విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 01 ఫిబ్రవరి 2025 8 పేజీలు

సూపర్ సిక్స్ అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కల్లబొల్లి మాటలతో కాలం దాటవేయకుండా ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి తరుపున చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఖజానా ఖాళీగా ఉండటంతో సూపర్ సిక్స్ అమలు చేయలేకపోతున్నామని కూటమి ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయం వారికి తెలియదా అని ప్రశ్నించారు. ఒక్క పెన్షన్ మినహా రైతుకు ఇస్తామన్న రూ.20 వేలు పెట్టుబడి సాయం, మహిళలకు ఉచిత బస్సు, రూ.15 వేల తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇలా ఏ ఒక్క హామీని కూడా అమలు జరపకుండా దాటవేసే ప్రయత్నాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రతి హామీ అమలు జరిపే విధంగా సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని, తద్వారా పేదలు లేని రాష్ట్రాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారని, ఈ అంశంపై సీపీఐగా తాము నిర్వహించిన పోరాటాలు, అర్జీల సమర్పణ కార్యక్రమాల ఫలితంగా ఇటీవలన జరిగిన క్యాబినెట్‌లో తీర్మానం చేయడం శుభపరిణామమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ఆదేశాలు కిందిస్థాయి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరెంట్ బిల్లు పట్టుకున్నా షాక్ కొట్టే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పిన హామీ ఎక్కడా అమలు జరిగిన దాఖలాలు లేవని అన్నారు. ఈ హామీని సైతం అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పేద, బడుగు, బలహీన, కార్మిక, కర్షక వర్గాల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

నియంతృత్వ విధానానికి ఇది అద్దం పడుతుంది: విద్యా వ్యవస్థపై రాష్ట్రాల స్వయం నిర్ణయాధికారాలను కాలరాసే విధంగా యూనివర్సిటీలకు వీసీలను నియమించే నిర్ణయాలను మిగతా 2 లో

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

- బడ్జెట్ కాపీలు దగ్ధం
- కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌కు నిరసనగా ఫిబ్రవరి 5న నిరసన ప్రదర్శనలు, బడ్జెట్ కాపీలు దగ్ధం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కేంద్ర కార్మిక సంఘాల నాయకులు సమావేశం నగరంలోని హనుమాన్ పేట దాసరి భవనంలో జరిగింది. కార్మికుల ప్రదర్శన, నిరసన, బడ్జెట్ కాపీలు దగ్ధం అంశాలపై చర్చించారు. ఫిబ్రవరి 5 ఉదయం 11గంటలకు గవర్నర్ పేట లెనిన్ సెంటర్లో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపొందించే ముందే ప్రభుత్వం రంగ సంస్థల పరిరక్షణకు బడ్జెట్ కేటాయింపులు, కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, నిధులు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య రక్షణ తదితర అంశాలను కేంద్ర కార్మిక సంఘ ప్రతినిధులతో చర్చించి నిర్ణయాలు చేయవలసి ఉంది. అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు రూపొందించాలి. ఇందుకు విరుద్ధంగా బడా కార్పొరేట్ కంపెనీలకు, వారికి లాభాలు దోచిపెట్టే విధంగా, కార్మికులకు, యావత్తు దేశప్రజలకు మిగతా 2 లో

ఎన్నికల విధులు పకడ్బంధీగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై రూపొందించిన నిబంధనావళి పుస్తకాన్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని నోడల్ అధికారులు ఎన్నికల విధులు పకడ్బంధీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గానికి ఎన్నికలకు సంబంధించి కలెక్టర్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ లతో కలసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు గాను ఏర్పాటు చేసిన మ్యాన్ మేనేజ్మెంట్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్ మెంట్, మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, కంప్లయింట్ల పరిష్కారం మరియు కౌంటింగ్ సెంటర్ల మేనేజ్ మెంట్ల పై ఏర్పాటు చేసిన నోడల్ అధికారులు ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా చదివి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో నోడల్ అధికారులు డిఆర్ఓ షేక్.ఖాజావలి, సిపిఓ శేషశ్రీ, డీటీసీ కె. సీతారామిరెడ్డి, జెడ్‌పీ సిఇఓ జ్యోతిబసు, అధికారులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : పారిశుద్ధ్య నిర్వహణ, తడిపొడి చెత్త సేకరణపై నగరపాలక సంస్థ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ అన్నారు. నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల ఆకస్మిక తనిఖీలో భాగంగా కలెక్టర్ వేకువజామున తనిఖీలు నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో రాజ్‌పేట, నేషనల్ కాలేజీ రోడ్డు, నాగపోతు దాజు సెంటర్, డంపింగ్ యార్డ్ ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి పారిశుద్ధ్య నిర్వహణను స్వయంగా పరిశీలించారు. పలు చోట్ల తడి, పొడి చెత్త వేరు చేయకుండా ఒకే డస్ట్‌బిన్‌లో వేయడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేసి స్వయంగా అవగాహన కల్పించారు. అధికారులు కూడా ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ ఇంటింటికి వెళ్లి నివాసితులతో మాట్లాడి తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పారిశుద్ధ్య నిర్వహణ ప్రత్యేక నోడల్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి దూర్జటి, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానంద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పోరాటయోధుడు

వట్టికొండ జగన్నాథం

30వ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి

వీరులపాడు-విశాలాంధ్ర: కమ్యూనిస్టు సిద్ధాంతాలు నేటికీ సజీవంగా ప్రజల్లో బలంగా ఉన్నాయంటే వట్టికొండ నాగేశ్వరావు లాంటి నాయకుల పోరాట విధానాలే కారణమని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. శుక్రవారం వీరులపాడులో వట్టి కొండ నాగేశ్వరరావు (జగన్నాథం) 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎంపీటీసీ మందూరి ప్రకాష్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మూడుబొమ్మల సెంటర్ వద్ద వట్టికొండ జగన్నాథం, అంబేద్కర్,



జగజ్జీవన్ రాయ్ విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం మెయిన్ సెంటర్లో కమ్యూనిస్టు పార్టీ జెండాను దోనేపూడి శంకర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కులమత రహిత సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాలను బలంగా నమ్మి ఆచరించిన నాయకుడు వట్టికొండ నాగేశ్వరరావు అన్నారు. బడుగు బలహీనవర్గాలు, అనగారిన వర్గాల అభివృద్ధికి జీవిత చర్మాంకం వరకు పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. నేటికీ న్యాయం కోసం ఎర్రజెండా వైపు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. వట్టి కొండ నాగేశ్వరరావు జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాల కొరకై పోరాటాలు నిర్వహించిన ఘనత ఆయనకే మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

కమ్యూనిస్టు పోరాటయోధుడు వట్టికొండ జగన్నాథం

దక్కుతుందన్నారు. నేటికీ వీరులపాడు కమ్యూనిస్టు గడ్డగానే గుర్తింపు పొందింది అంటే అది వట్టి కొండ నాగేశ్వరరావు అనుసరించిన విధానాల వల్లనేనని ఆయన గుర్తు చేశారు. ఆస్తులను సైతం ప్రజా పోరాటాల కొరకు తృణప్రాయంగా వదిలేసిన గొప్ప చరిత్ర నాగేశ్వరరావుదని అన్నారు. ఏ దేశంలో నైనా ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉంటూ పరిపాలన చేస్తున్నాయంటే అది కమ్యూనిస్టు పార్టీల వల్లనేనని ఆయన అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొని కమ్యూనిస్టు సిద్ధాంతాల కొరకు పోరాటాలు చేస్తే జీవితాంతం ప్రజలు గుండెల్లో నిలుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీపీఐ నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, సీపీఎం మండల అధ్యక్షులు చాట్ల రవి, సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి కోశాధికారి ఆర్.పిచ్చయ్య, నందిగామ సీపీఐ కన్వీనర్ చుండూరు సుబ్బారావు, సర్పంచి కలమాల సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వాసిరెడ్డి రాధాకృష్ణ పొందుగల వెంకట్రావు, చావా శివాజీ, మండల టీడీపీ నాయకులు, రైతు సంఘం నాయకులు చీదురాల భరత్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాసరావు, దళిత పోరాట సంఘ అధ్యక్షులు రాయప్ప, సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ షేక్ గుల్ మహమ్మద్, కొమ్మినేని వెంకటపతిరావు, చెన్నారావుపాలెం మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ అహ్మద్, సుంకర నరసింహారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు షేక్ సర్దార్ సాహెబ్, సీనియర్ నాయకులు దేవ భక్తుల రామ్మోహనావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

పన్నుల భారాలు మోపేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని సమావేశానికి హాజరైన నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ అనుకూల నీతిఆయోగ్ పెద్దలు, బడా కార్పొరేట్ ప్రతినిధులు, ఫిక్కీ లాంటి కంపెనీల అసోసియేట్ ప్రతినిధులతో రూపొందించబడిన బడ్జెట్ ఏ వర్గాలకు మేలు చేర్చుతుందో అంచనా వేయవచ్చని కార్మిక నాయకులు చర్చించారు. అందుకే కార్మిక వ్యతిరేక, బడా కార్పొరేట్ కంపెనీల అనుకూల బడ్జెట్‌కు నిరసనగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఫిబ్రవరి 5న విజయవాడ లెనిన్ సెంటర్లో 200 మంది కార్మికులతో నిరసన చేపట్టాలని, బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాలని సమావేశానికి హాజరైన కార్మిక నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి యస్.వెంకట సుబ్బయ్య, జిల్లా నాయకులు కె.ఆర్ ఆంజనేయులు, వియ్యపు.నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటేశ్వరరావు, ఎం ప్రసాద్, విజయ్ బాబు పాల్గొన్నారు.

ఎంపీఏ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠంలో రెండు రోజులపాటు జరిగే ప్రాక్టికల్ పరీక్షల్లో భాగంగా తొలిరోజైన శుక్రవారం ఎంపీఏ రెండవ సంవత్సర విద్యార్థులకు "దరువులు- ఉప కథలు" అంశంపై మూడవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. 17 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరిశీలకులుగా భాగవతుల శ్రీనివాస శర్మ(విజయవాడ) వ్యవహరించగా చీఫ్ సూపరింటెండెంట్‌గా కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ చింతా రవి బాలకృష్ణ కొనసాగారు.

అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధం

విశాలాంధ్ర-కూచిపూడి: కోసూరు గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడు నివాస గృహాలు దగ్ధమై ఆ కుటుంబాలు నిర్వాసితులయ్యారు. గ్రామంలోని మల్లంపల్లి వెళ్లే రోడ్‌లో గల చెంచుల కాలనీలో గ్యాస్ సిలిండర్ లీకై జరిగిన అగ్ని ప్రమాదంలో బోగం చింతయ్య, బోగం ఏడుకొండలు, నల్ల పోతుల రాములమ్మ, బోగెం బాలకృష్ణ, ఆవుల పెదవెంకమ్మ, ఆవుల కోటేశ్వరరావు, ఆవుల వాసు ఇళ్లు పూర్తిగా దగ్ధమై వాటిల్లో నివాసం ఉంటున్న 10 కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. సమాచారం అందుకున్న మొవ్వ అగ్నిమాపకకేంద్ర అధికారి కొణతం వెంకటేశ్వరరావు సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా బాధితులకు బియ్యం, కూరలు, నిత్యావసర వస్తువులు వంట చేసుకోవడానికి రెండు గ్యాస్ సిలిండర్లను అందజేసినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. సర్పంచ్ పెనుమూడి రమేష్, కార్యదర్శి ఎంఎన్ఎస్ మూర్తి, టిడిపి, వైసిపి నాయకులు, గ్రామస్తులు బాధిత కుటుంబాలను పరామర్శించారు

అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు తప్పవు: ఎస్సై

విశాలాంధ్ర-కంచికచర్ల: సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు పెట్టి ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేసి శాంతి భద్రత లకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని కంచికచర్ల ఎస్సై బోసగిరి రాజు తెలిపారు. అసభ్యకర పోస్టులు పెట్టి ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పరిటాల కు చెందిన గొల్లపల్లి జమలయ్య అను వ్యక్తిని కంచికచర్ల పోలీసు వారు అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీ కి పంపినట్లు తెలిపారు.కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని, అసభ్యకర పోస్టులు పెట్టేవారు ఎంతటి వారైనా సరేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

సూపర్ సిక్స్ అమలు చేయాలి

తన అధీనంలోకి తెచ్చుకోవడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వానికి అద్దం పడుతుందని జంగాల మండిపడ్డారు. దీనిని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు ఖండించలేని స్థితిలో ఉండటం అత్యంత దౌర్భాగ్యమైన విషయమని అన్నారు. ఒకపక్క కేరళ, తెలంగాణ ప్రభుత్వాలు తమ హక్కులను కాపాడుకుంటామని స్పష్టం చేస్తుంటే రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం మాత్రం నోరుమెదపటం లేదని విమర్శించారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నమైపోయాయని, కనీసం రెండు పూటలా భోజనం కూడా చేయలేని దుస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏ ఒక్క కార్మికవర్గం సంతోషంగా లేదని, కార్మిక హక్కులు కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్‌లు తీసుకురావాలనే ప్రయత్నమే అందుకు కారణమని చెప్పారు. అదేవిధంగా రైతాంగం సైతం బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తుందని, రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలపై రైతు సంఘాలు, వామపక్షాలు సాగించిన పోరాటాల ఫలితంగా నరేంద్ర మోదీ నల్లచట్టాలను ఉపసంహరించుకుంటున్నట్లు డ్రామాలాడి దొడ్డిదారిన వాటిని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కేవలం పది మంది గుత్తకోటీశ్వరులు, నరేంద్ర మోదీ బంధువులు, స్నేహితులు, గుజరాత్ పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో దేశ ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థలు చిక్కుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అనేక ప్రాంతాలలో నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారందరికీ రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు, రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 5వ తేదిన గుంటూరులో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న సుమారు 57 కోట్ల మంది కార్మికవర్గానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని, లేనిపక్షంలో కార్మికవర్గాన్ని సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, కాబోతు ఈశ్వరరావు, బందెల నాసర్‌జీ, జిల్లా సమితి సభ్యులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ.300 వేతనం అందాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు దినసరి సగటు వేతనం రూ.300 హక్కుగా పొందేలా అధికారులు,సిబ్బంది సరైన ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శుక్రవారం ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లుతో ఉపాధిహామీ పథకం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, పెన్షన్ల పంపిణీపై టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ సరైన అవగాహన కల్పించి ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.300 లభించేలా డ్వామా అధికారులు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పని మార్కింగ్, మస్టరింగ్ విషయాల్లో స్పష్టమైన అవగాహనతో వ్యవహరించాలన్నారు. పటిష్ట పర్యవేక్షణతోనే లక్ష్యాలను చేరుకోగలమన్నారు. విధుల నిర్వాహణలో ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే ఉపేక్షించేది లేదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. 286 గ్రామ పంచాయితీల్లో ఉన్న 264 ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేయాలని ఆదేశించారు. కేంద్రాలు ఏని 22 పంచాయితీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కేంద్రాలు రహదారులతో అనుసంధానం చేసి ఫెన్సింగ్‌తో పాటు వర్మీ సీడింగ్ జరగాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్సులో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డ్వామా పీడీ రాము, ఆర్డీవోలు చైతన్య, మాధురి, బాలకృష్ణ పాల్గొన్నారు.

సుంకర శ్రీనివాసరావు సేవలు ఆదర్శప్రాయం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధైన సమాచార శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది సేవలు అత్యంత కీలకమని, సుదీర్ఘకాలం పాటు సమాచార శాఖలో వివిధ హూదాల్లో పనిచేసి డివిజనల్ పీఆర్ఓగా పదవీవిరమణ చేసిన సుంకర శ్రీనివాసరావు అందించిన సేవలు నేటితరం అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కృష్ణాజిల్లా డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో డివిజనల్ పీఆర్ఓగా పని చేస్తూ పదవీ విరమణ చేసిన సుంకర శ్రీనివాసరావు దంపతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాలాజీ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సత్కరించి, అభినందించారు. జిల్లాకోర్టు సెంటర్‌లో గల విజయశ్రీ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన శ్రీనివాసరావు అభినందన, వీడ్కోలు సభలో డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌వి. మోహనరావు, డివిజనల్ పీఆర్‌ఓలు జి. రాజేష్, కె. రవి, ఏఈఐఈ జె.శ్రీనివాసరావు, ఏవిఎస్ వేమూరి ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి. బాలాజీ, సీనియర్ అసిస్టెంట్ కె. వెంకటేశ్వరరావు, తదితరులు అభినందించారు.

LOST OF PASSPORT

I, **Anne Gayathri**, W/o. Anne Srinivasa Rao, R/o. D.No. 5-157/2, Flat No. 1003, Malaxmi Daimond Narayanapuram Colony Road, Nidamanuru Vijayawada Rural, NTR Dist. - 521104, A.P. I have lost my **Passport No. J0242238** issued on 02-08-2010 at Hyderabad. Expiry on 01-08-2020. While I am Traveling time at Vijayawada I, lost my passport. If any body found please contact.

✆ 91331 02345

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ కోర్టులో

IA No. 166/2024 In OS No. 155/2024

Between:
Boska Sarojini ...Petitioner/Plaintiff
AND
Vakam Parvathi Alias Vakula Parvathi ... Respondent/Defendant

పై దాఖలా మీకు అనగా defendant : Vakam Parvathi alias Vakula Parvathi, W/o. Vakam Rama Rao, Door No.76-14-142, New Jojinagar, H.B. Colony, Bhavanipuram, Vijayawada, N.T.R. Dist.-520012, ప్రతివాది అయినా మీ హాజరు నిమిత్తం తేదీ: **21-02-2025** నకు వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం గం॥ 10:30** ని॥లకు పై కోర్టు వారి ఎదురు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై దావాలో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: **21-02-2025**

కప్పెర నాగేంద్రబాబు, న్యాయవాది,
#32-26-59 Opp: SRR కాలేజ్,
Upstairs అపోలో ఫార్మసీ,
మాచవరం, విజయవాడ-4.
ఫోన్: **9030799848.**

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ కోర్టులో

OS No. 155/2024

Between:
Boska Sarojini ... Plaintiff
AND
Vakam Parvathi Alias Vakula Parvathi ... Defendant

పై దాఖలా మీకు అనగా defendant : Vakam Parvathi alias Vakula Parvathi, W/o. Vakam Rama Rao, Door No.76-14-142, New Jojinagar, H.B. Colony, Bhavanipuram, Vijayawada, N.T.R. Dist.-520012, ప్రతివాది అయినా మీ హాజరు నిమిత్తం తేదీ: **21-02-2025** నకు వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం గం॥ 10:30** ని॥లకు పై కోర్టు వారి ఎదురు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై దావాలో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: **21-02-2025**

కప్పెర నాగేంద్రబాబు, న్యాయవాది,
#32-26-59 Opp: SRR కాలేజ్,
Upstairs అపోలో ఫార్మసీ,
మాచవరం, విజయవాడ-4.
ఫోన్: **9030799848.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR VIJAYAWADA

I.A.No. 89/2023 IN ARBITRATION CLAIM PETITION NO.10 /2023

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep.by its Foreman CumSr.Manager K.Srinivasa Rao, ITown Branch, Vijayawada-I
..Disputant /PETITIONER
And
Y.HEMANTH KUMAR and others
...Opponents / RESPONDENTS

Res.No 2: Kilaru Radha Krishna, S/o. K.Venkateswara Rao(Late) R/o D.No.2-22, Indira Nagar, Kamavarapukota, Eluru District 534449

Please take Notice that the above arbitration is filed by the Disputant for recovery of **Rs.32,26,938/-** sub sequent interest, costs, etc.Subsequently, the **I.A.No.89/2023** is filed against you and others to the attach the Schedule property before award against you and the case stands posted to **07-02-2025** for your appearance. In case of your failure to appear before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Nagar, Opp: Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada at10-00 A.M.on 07-02-2025 either in person or through Advocate, the matter will be decided Exparte.

(By Order Of the Hon 'ble Deputy Registrar of Chits/ Arbitraror)

(S.RAJENDRA PRASAD)
ADVOCATE FOR DISPUTANT
VIJAYAWADA.

నాట్యాచార్య 'పూర్ణ'కు 'యజ్ఞ నారాయణ శర్మ' పురస్కారం

విశాలాంధ్ర-కూచిపూడి: కేంద్ర సంగీత నాటక అకాడమీ అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు గ్రహీత, నాట్య లెజెండ్ కీర్తిశేషులు భాగవతుల యజ్ఞ నారాయణ శర్మ (విజయవాడ) అవార్డు-2025 నాట్యాచార్యవేలేశ్వరపు పూర్ణచంద్రరావు (మచిలీపట్నం)కు శుక్రవారం అందజేశారు. ఆయన కుమారుడు నాట్యాచార్య భాగవతుల శ్రీనివాస్ శర్మ భవాని దంపతులు కూచిపూడి శ్రీ సిద్దేంద్ర యోగి నాట్య కళాపీఠంలో నిర్వహించిన కార్యక్రమంలో అందించిన అవార్డులో శాలువా, జ్ఞాపికతోపాటు 5,116 రూపాయలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం) పసుమర్తి హరినాధ శాస్త్రి (మృదంగం), విద్యార్థులు పాల్గొన్నారు. 2021లో ప్రారంభించిన ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాలను ఇప్పటివరకు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీతలైనకళా పీఠం విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, పసుమర్తి రత్తయ్య శర్మ, మహంకాళి శ్రీమన్నారాయణ శర్మ, చింతా సీతారామాంజనేయులకు వరుసగా అందజేసినట్లు శ్రీనివాసశర్మ భవాని దంపతులుతెలిపారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: ఎస్సై

విశాలాంధ్ర-పెదపారుపూడి: ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని అన్నారు. బైక్ ర్యాలీ అనంతరం హెల్మెట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.4.17లక్షలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలోనీ హుండీలను దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం లెక్కించారు. రూ.4,17,814 లక్షలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, ధర్మకర్తల ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి భక్తులు తమ వంతు సహకారం అందించాలని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఉయ్యూరు సుధాకర్, కమిటీ సభ్యులు లోయ వాసు, పంచగుమర్తి శ్రీనివాస రావు, విక్కుర్తి పోతురాజు, శలంకాయల లీలాకుమారి, వీరమాచనేని శైలజ, ఎరికపాటి సుశీల, గుడివాడ హేమ, కోలాట బృందం, ఉయ్యూరు బాబురావు సేవాబృందం పాల్గొన్నారు.

రోడ్డు పరిశీలన

విశాలాంధ్ర-అవనిగడ్డ: పులిగడ్డ పంచాయతీ శివారు పాత కోటలో నిర్మిస్తున్న సిసి రహదారులను సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఏఈ బ్రహ్మానంద బాబు రహదారి నాణ్యత విషయంలో రాజీ పడకుండా పటిష్టంగా నిర్వహించాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ, మండలి పవన్ పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు, పీఎఫ్‌లు చెల్లించకుంటే సమ్మెబాట

విశాలాంధ్ర - గుడివాడ : ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, శానిటేషన్ మహిళా పారిశుద్ధ్య కాంట్రాక్టర్ గత 2 నెలల జీతాలు, 3సంవత్సరాల ఫిఎఫ్‌లు ఫిబ్రవరి 4లోపు చెల్లించకుంటే నిరవధిక సమ్మెను చేస్తామని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, ఎన్జీవోస్ గుడివాడ తాలుక యూనిట్ కార్యదర్శి గోగులమూడి రాజేంద్ర హెచ్చరించారు. శుక్రవారం అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, శానిటేషన్ మహిళా కార్మికులు జీతాలు, ఫిఎఫ్‌లు విషయమై చర్చలకు వచ్చిన జిల్లా డిసిహెచ్‌ఎస్ డా॥ జయరాజు, ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిరాదేవితో ఏఐటీయూసీ, ఎన్జీవో నాయకులు చర్చలు జరిపి ఫిబ్రవరి 5లోపు కార్మికులకు జీతాలు, ఫిఎఫ్ బకాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని లేని పక్షంలో సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వద్దాది రమణమ్మ, కనుమూరి విజలక్ష్మి, వెల్పూల ధనలక్ష్మి, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మవతి, కోటేశ్వరమ్మ, థెరేజమ్మ, మణిమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరీ అమ్మవారి పల్లకీసేవ

విశాలాంధ్ర - చల్లపల్లి: వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం చల్లపల్లిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావుల ఆధ్వర్యంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ భవనంలో కార్యక్రమం ప్రారంభమైంది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి చిత్రపటానికి పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో చేపట్టిన కలశజ్యోతి ప్రదర్శన, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహ పల్లకీసేవను ఎమ్మెల్యే ప్రారంభించారు. పురవీధుల్లో ఆధ్యాత్మిక భరితంగా కలశజ్యోతి, పల్లకీసేవ సాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఆర్యవైశ్యసంఘ నేతలు జల్లూరి ప్రసాద్, కొల్లిపర సాంబశివరావు, తమ్మన సతీష్కుమార్, దింటకుర్తి జ్యోతి, ఉరిమి మణికాంత్, కొల్లిపర నళిని వరలక్ష్మి, చెన్నగిరి సుజాత, తమ్మన సాంబశివరావు, దేసు సుధాకర్, మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం, వరదా రాజశేఖర్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్‌సీఎం వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఘంట సాల: మండల పరిధి లోని తెలుగురావు పాలెం ఆర్.సి.ఎం చర్చ్ లో వార్షికోత్సవం కూచిపూడి ఫాదర్ పులిపాక జాకప్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతీ ఏడాది మాదిరిగానే విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆది ఆంధ్ర ఫీల్డ్ సంఘ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఆరుంబాక రవి, జనసేన నాయకులు సుగ్గన పవన్ కుమార్, శ్రీనివాస్, గ్రామస్తులు, విశ్వాసులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేస్తారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వీరపనేని గూడెం, ఏపీఐఐసి ఇండ స్ట్రియల్ ఏరియా, తెంపల్లి, మర్లపాలెం హౌసింగ్ కాలనీ, బల్లిపర్రు, మెట్లపల్లి, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తారు. వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

'ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది'

విశాలాంధ్ర-పమిడిముక్కల: అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, సంస్కారమైనదని తాడంకి మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఎన్వికే స్వామి పదవీవిరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభా అధ్యక్షుడు శ్రీనివాస రావు మాట్లాడుతూ స్వామి మాస్టారు సమయపాలనకు మారుపేరని తల్లిదండ్రులతో వారి పిల్లలు గురించి వాకబు చేసేవారని అన్నారు. ఈ సందర్భంగా ఎన్వికే స్వామి దంపతులను పాఠశాల సిబ్బంది విద్యార్థులు బంధువుల ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ వీర్ల నాగరాజు, ఆంజనేయ శాస్త్రి, అనిల్ కుమార్, యుటిఎఫ్ నాయకులు చాగంటి మనోహర కుమార్, విద్యా కమిటి చైర్మన్ భవాని తదితరులు పాల్గొన్నారు.

మహిళ మార్ట్ ప్రారంభించిన కోగంటి

విశాలాంధ్ర- కంచికచర్ల: జుజ్జూరు రోడ్డులో గలమహిళా మార్ట్‌ను నూతన కాంప్లెక్స్‌కు శుక్రవారం మార్చిన సందర్భంగా నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం స్థానిక చెవిటికల్లు సెంటర్ నందుగల వెలుగు మహిళ మార్ట్‌ను జుజ్జూరు రోడ్డు నందు గల నంబూరు దుర్గారావు నూతన షాపింగ్ కాంప్లెక్స్ కు మార్చారు. ఈ కాంప్లెక్స్‌ను మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు చేతులతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచికచర్ల మండలం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత డ్వాక్రా మహిళలకువారి స్వగృహాలకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల నిత్యావసర సరుకులను అతి తక్కువ ధరకు అందించడమే ఈ మహిళా మార్ట్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్క డ్వాక్రా మహిళ ఈ మహిళా మార్ట్‌ను సద్వినియోగ పర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని నర సింహారావు, గుర్రం రామకృష్ణ నన్నపనేని కృష్ణమూర్తి, (బాబు)టిడిపి,గుత్త ఓంకార్ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావుమండల సమైక్య అధ్యక్షు రాలు నల్ల నాగుల అరుణ వేమ కిషోర్ పుల్లగూర బాబు,కుర్ర రామారావు, గుత్త రమేష్,వాసు బర్రె, నంబూరు దుర్గారావు, వేమా వెంకటేశ్వరరావు, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు స్రవంతి, సుమతి, శేషారాణి, వెలగా కలాదేవి, అమల, పాషి ఈవోలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెండో రోజు ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక బంటిమిల్లి రోడ్డు, ఓల్డ్ బైపాస్‌రోడ్, పంచవటి కాలనీలో ద్విచక్ర వాహనంపై శుక్రవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పంచవటి కాలనీవాసులు తెలిపిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బంటిమిల్లి రోడ్డులోని ఫిష్ మార్కెట్ మహిళలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. ప్రజా వేదిక కార్యాలయంలో అందుబాటులో ఉంటామని తెలిపారు.

కోడ్ అమలుతో ఫ్లెక్సీల తొలగింపు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: శాసనమండలి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన సందర్భంగా విస్సన్నపేట మండలంలో వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్నట్లు పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ కుమార్ తెలిపారు. తొలుత స్థానిక మండలపరిషత్తు కార్యాలయం వద్ద నుంచి విస్సన్నపేట పంచాయతీలోని ఫ్లెక్సీలను తొలగింపజేశారు.

3న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్ : మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 3న జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. ఆ రోజు ఉదయం 10గంటలకు ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. మండలపరిషత్తు సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

ఎమ్మార్పీఎస్ సభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి: ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా ఈనెల 7వ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డబ్బులు, వేలగొంతులు అనే నినాదంతో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎంఆఎఫ్ జిల్లా నాయకులు రావెళ్ల వరుణ కుమార్, ఎంఆర్పిఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి బడిపడి రాజులు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

అమ్మవారి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - చల్లపల్లి : కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయం వరకూ కలశజ్యోతి సాగగా, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ, హేమంత్ కృమార్లు కమిటీవారి ఆధ్వర్యంలో అమ్మవారికి గాజులతో విశేష అలంకరణ చేశారు. ఆలయ ఆవరణలో రంగు రంగుల ముగ్గులతో అమ్మవారి చిత్రాన్ని రూపొందించి చుట్టూ అఖండజ్యోతులు వెలిగించారు. వాసవీ మహిళా మండలి సభ్యులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

ఐక్యకాపరుల 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - చల్లపల్లి: చల్లపల్లి మండల ఇమ్మానియేల్ ఐక్యకాపరుల సహవాసం 30వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. అధ్యక్షులు బిషప్ సుదర్శన్ మోజెస్, ఉపాధ్యక్షులు సాల్మన్‌రాజు, కార్యదర్శి ఎం.మరియకుమార్, కోశాధికారి తాతా సత్యమూర్తి, జి.ఏసురాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో ఏసీపీ ఆర్.రామచంద్రయ్య, ఏఎస్ఐలు ఎం.రమణ, సిహెచ్.వెంకటేశ్వరావు, హెచ్‌సీ జే.దుర్గారావు, హోంగార్డ్స్ జి.దుర్గారావు, ఎ.రజని శుక్రవారం పదవి వీరమణ పొందారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాలతో అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత పదవీ విరమణ పొందిన వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందుతున్న వారు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ ట్రైనీ డీఎస్పీ పి.సునీత, ఆర్ఐలు శ్రీనివాసరావు, సుధాకర్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య, సభ్యులు, అధికారులు, సీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఊలు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళా మనోవికాస్ సంస్థ గత సంవత్సరం విశాఖపట్నంలో ఉలుతో చేసిన స్వేటర్లు చేసి గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించారు. దానిలో భాగంగానే ఉలుతో చేసిన బ్లాంకెట్స్ అల్లి, విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు, బాలింతలకు అంజేశామని బృంద సభ్యురాలు కానూరి కుసుమ కుమారి తెలిపారు.

నిరాశ్రయులకు సరుకుల వితరణ

విశాలాంధ్ర - గుడివాడ : మందపాడులోని నిరాశ్రయులు ఆశ్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) నిత్యావసరవస్తువులు, ఇతర సామాగ్రి అందజేశారు. శుక్రవారం స్థానిక మందపాడులోని నిరాశ్రయులు కేంద్రంలోని వృద్ధులకు నిత్యవసర వస్తువులు, వృద్ధులకు ఉపయోగపడే వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అనే నినాదంతో గుడివాడ పట్టణంలో ఆకలిగ ఉన్న వారికి అన్నం పెడుతూ, సమాజంలో ప్రతి ఒక్క మనిషి సహాయం చేయాలని ఆలోచనతో సామాగ్రిని అందజేశామన్నారు. కార్యక్రమంలో ఆదరణ సేవా ఫౌండేషన్ చైర్మన్ బోనం గోపిక, రీటా, హంసలేక, లంకా రాంబాబు, చరణ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర-గన్నవరం: నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు శుక్రవారం గన్నవరం పట్టణంలో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని ఓటర్లను కలిసి మన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటర్ల పోలింగ్ బూత్ ఇంచార్జ్‌లు తంగిరాల శ్రీనివాసరావు, దేవినేని సులోచన రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏవీ రమణ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: రిటైర్మెంట్ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో జరిగేదేనని, మిగిలిన జీవితాన్ని సుఖ సంతోషాలతో జీవించాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంటెంట్ డి.ఆశాలత పేర్కొన్నారు. శుక్రవారం ముదుస్తంభాల సెంటర్లోని ఎస్ఎస్ఆర్ కళ్యాణమండపంలో ఏవీ రమణ పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ హాస్పటల్‌కు వచ్చిన రోగులను సొంత మనుషుల్లాగా చూసుకుంటూ వైద్య సేవలు చేసేదని ప్రసంశించారు. విధినిర్వహణలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవడం తప్పవని, డాక్టర్స్ తోటి, తన తోటి వైద్య సిబ్బందితో నవ్వుతూ సలహా ఇచ్చేవారని, రాత్రి అనగా పగలనకా రోగులకు సేవ చేస్తూ తన చేసిన సేవలు అభినందించక తప్పదని ఆమె అన్నారు. సీపీఐ రాష్ట్ర కంట్రోలర్

పదవీ విరమణ సభలో వక్తలు

కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ ఏవీ రమణ చేసిన సేవలు ఎంత చెప్పినా తక్కువేనని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలిగా సేవలు చేశారని, సభ్యుల సమస్యలను ఆమె ఎంతో చాకచక్యంగా పరిష్కరించేదని కొనియాడారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంటెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ నిరంజన్ కుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఉల్లి కృష్ణ, బట్రాజు రాంబాబు, కరెడ్ల అంజనీ కుమార్, డాక్టర్స్, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలు ఏర్పాటు

విశాలాంధ్ర - ఘంటసాల: ఘంటసాలకు చెందిన అయినపూడి వెంకటరామయ్య- విశాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదర్శ రైతు అయినపూడి విజయ కుమార్, కుటుంబ సభ్యులు ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా రూ.50 వేలు విలువ కలిగిన 8 సిమెంట్ బల్లలను ఘంటసాల పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఘంటసాల ఘోటకం కాలనీలో 2 సిమెంట్ బలలు, స్థానిక రుద్ర భూమి వద్ద 2 సిమెంట్ బల్లలు, పెన్నేరమ్మ గుడి వద్ద 1 సిమెంట్ బల్ల, జగనన్న కాలనీలో 1 సిమెంట్ బల్ల, ఘంట సాల -పిడుగువానిపల్లి సమీపంలోని పొలాలలో రైతులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేశారు.

డీజీపీని కలిసిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రాష్ట్ర నూతన డీజీపీ హరీష్ కుమార్‌ను విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చిన హరీష్‌కుమార్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపి, అనంతరం పుష్పగుచ్ఛం అందజేశారు.

కబేళాను మరింత అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కబేళను మరింత అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. స్థానిక ఎంజీ రోడ్, కబేళ, వైవిఆర్ ఎస్టేట్, అజిత్‌సింగ్ నగర్ ప్రాంతాల్లో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబేళాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అక్కడ కల్పించిన సౌకర్యాను సద్వినియోగం పరుచుకోవాలని, నిత్యం వ్యర్థాల నిర్వాహణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్‌రెడ్డి, సీఎంఓహెచ్ డా.సురేష్‌బాబు, ఎస్ఈలు సత్యనారాయణ, సత్యమారి, ఏఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వివాహ వేడుకల సూత్ర ప్రత్యేక వస్త్ర ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇండియన్ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ సూత్రా వివాహ కాలానికి ప్రత్యేక వస్త్రాలతో అద్భుతమైన వెడ్డింగ్ స్పెషల్ ఎడిషన్ విజయ వాడ నగరానికి తీసుకువచ్చినట్టు నిర్వాహకులు చెప్పారు. నగరంలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో సూత్ర ప్రదర్శన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 31, ఫిబ్రవరి 1వ తేదీలలో ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నమన్నారు. ఫ్యాషన్, జీవనశైలి ఉపకరణాలు, అద్భుతమైన పెళ్లి దుస్తులు, చక్కటి ఆభరణాలు, స్టైలిష్ ఉపకరణాలతో కూడిన ప్రత్యేక సేకరణలు అన్నింటిని ఒకే వేదికలో ప్రదర్శించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. భారతదేశం అంతటా నగరాల్లో ఎగ్జిబిషన్‌లను విజయవంతంగా నిర్వహించే గొప్ప వారసత్వంతో సూత్రా ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు, లైఫ్‌స్టైల్ బ్రాండ్‌లు విలాసవంతమైన కలెక్షన్‌లను ఒకచోట చేర్చి ఫ్యాషన్ అభిరుచి కలవారికి తాజా ట్రెండ్‌లు మరియు ఆవిష్కరణలను సూత్రా అందిస్తుంద న్నారు. వివాహ వస్త్రాలకు మరింత వైభవం చేకూర్చాలి అనుకుంటే, ఆభరణాల సేకరణను తాజా పర్చుకోవాలన్నా, ప్రత్యేకమైన ఉపకరణాలను పొందాలి అనుకున్నా ఈ సూత్రా ప్రదర్శన తప్పక సందర్శించవలసినదిగా కోరారు. సాంప్రదాయ, ఆధునిక, ఫ్యాషన్, ప్రత్యేక వివాహ దుస్తులు, గృహాలంకరణ, హ్యాండీక్రాఫ్ట్స్, ఇతర విభిన్న తరహా ఉపకరణాలు ఎగ్జిబిషన్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

నాగేశ్వరరావుకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర - చల్లపల్లి: అరజా నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాగోలు పంచాయితీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట శ్రీనివాసరావు అధ్యక్షతన అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ నాగేశ్వరరావు గత 30 సంవత్సరాలుగా వక్కలగడ్డ, చల్లపల్లి, పాగోలు పంచాయతీలలో బిల్ కలెక్టర్‌గా విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. చల్లపల్లి ఎంపీడీవో ఏవీ రమణ, చల్లపల్లి జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి, ఈఓఆర్డి వి.రవిశంకర్, సూపరింటెంట్ అతావుల్లా, శ్యాంసన్, బ్రహ్మానందరావు, గ్రామ కార్యదర్శి పి.రాంబాబు, చల్లపల్లి గ్రామ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు, విశ్రాంత ఈవోఆర్డి దాసి సీతారామారావు, గ్రామ పెద్దలు వేమూరి రమేష్ బాబు, మేకా పెద్దబ్బాయి, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, పాగోలు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు తదితరులు నాగేశ్వరరావు-శేష కుమారి దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వాసవీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన: కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం కన్యా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ కొల్లూరి. చిన్నా, తమ్మన వెంకట సుబ్బారావు, ఇమ్మడి నాగపోతరావు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ప్రధాన అర్చకులు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పలువురు టీడీపీ నాయకులు పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించారు. కొల్లూరి రాధాకృష్ణ, జవ్వాజీ.నాగు, కోడూరు రమేష్, గుర్రం నారాయణ పాల్గొన్నారు

ఎరువుల షాపుల్లో తనిఖీ

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలో ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించారు. కంచికచర్ల గ్రామంలో జుజూరు రోడ్డులో శ్రీ విజయ దుర్గ పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ రికార్డుల పరిశీలించగా లైసెన్సులో ఫారం ఓ లేకపోవటం వలన అమ్మకాలను నిలిపివేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నందిగామ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ సహాయ సంచలకులు శశికళ ఆధ్వర్యంలో తనిఖీ జరిగింది. మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్రో బాల్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 24వ గ్రిగ్ గుడివాడ సబ్ జోన్ బాల బాలికల ఆటల పోటీలలో పెదపారుపూడి మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సీనియర్ బాలికల విభాగం త్రో బాల్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన సందర్భంగా మార్పు ట్రస్ట్ అధినేతలు రావూరి సాధిక్, రావూరి చిన్న కోటేశ్వరరావులు విద్యార్థులను శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మెగా స్టడీ అబ్రాడ్ ఫెయిర్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఏజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ సరైన మార్గదర్శకం చేసి, మంచి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు, వసతి, స్కాలర్‌షిప్ పొందేలా తోడ్పాటును అందిస్తుందని సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ కేచిత్ గోయల్ తెలిపారు. తమ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులను విదేశీ విద్యకు వివిధ దేశాలకు పంపించడం జరిగిందని వెల్లడించారు. విద్యార్థులు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొంది, అక్కడ విద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని సేవలను అందజేస్తామని తెలిపారు. డివి మానర్ హోటల్ లో ఏజంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో మెగా స్టడీ అబ్రాడ్ ఫెయిర్ ను ఏర్పాటు చేసారు. 30 విశ్వవిద్యాలయాలు ఈ ఫెయిర్ లో పాల్గొన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఫెయిర్ లో పాల్గొని విదేశాల్లో ఉన్న విశ్వవిద్యాలయాలు, అక్కడ అందిస్తున్న కోర్సులు, ఫీజులు, స్కాలర్‌షిప్ ల వివరాలు, వీసా, వసతి సౌకర్యాలు, ఉద్యోగ అవకాశాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును విశిష్టమైనదిగా గుర్తించి ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం జరిగిన ఆత్మార్పణ వేడుకలకు యరపతినేని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూర్ణకుంభం, వేదమంత్రోచ్ఛరనలతో ఆయనకు అర్చకులు, ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. అధికారికంగా అమ్మవారికి ఎమ్మెల్యే యరపతినేని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గం పట్ల సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక స్థానం ఉందని అందుకే అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులు ఇచ్చారన్నారు ఆర్యవైశ్య అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ కూడా ఏర్పాటుచేసి వారికి అండగా ఉండేలా చర్యలు చేపట్టిన ఘనత ఉమ్మడి ప్రభుత్వాని దన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త రఘురామయ్య, ప్రధాన కార్య దర్శి మద్దాలి సుబ్బయ్య, కోశాధికారి చిట ప్రోలు సాంబశివరావు, పురపాలక కొత్త వెంకట సుబ్బారావు, కనిగిరి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరు శశి కుమార్‌తో పాటు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ఈ నెల 20నుండి పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత పశువైద్యశిబిరములు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజున మండలంలో పరగటిచర్ల, రొంపిచర్ల గ్రామాలలో పశువైద్యశిబిరములు జరిగాయి. ఈ పశు వైద్యశిబిరములలో వైద్యాధికారులు డాక్టర్ అవుల సాయి మహేష్ రెడ్డి, డాక్టర్ వంశీ ప్రసాద్ లు పాల్గొని వైద్య సేవలు అందించారు. మండలంలో ఇప్పటి వరకు 24 పశువైద్య శిబిరాలు నిర్వహించామని అన్నారు. ఈ వైద్య శిబిరాలలో 1682 జంతువులకు వైద్యం అందించామన్నారు. 263 చూడి కట్టని ఆవులకు, గేదెలకు ప్రత్యేక చికిత్సలు చేశామని అన్నారు. 184 కృత్రిమ గర్భ ధారణలు నిర్వహించామన్నారు. 536 జంతువులకు చూడి నిర్ధారణ చేశామన్నారు. ఈ పశువైద్యశిబిరాలు ద్వారా 1753 మంది రైతులు లబ్ది పొందారన్నారు. ఈ పశువైద్యశిబిరములు విజయవంతం అయ్యేందుకు సహక రించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు, రైతులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడి బోయిన రాధిక సూచించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించి మాట్లాడుతూ పట్టణానికి ఉన్న ఆర్థిక వనరుల ద్వారా అనేక అభివృద్ధి పనులు చేస్తు న్నట్లు తెలిపారు. రోడ్లు, కాలువల నిర్మాణాలు జరిగే ప్రాంతాల్లో కొందరు ఇళ్ళ యజమానులు పని చేసేం దుకు అవసరమైన నీటిని ఇచ్చేందుకు వెనకడుగు వేస్తు న్నారని, ప్రజలు ఇలాంటి విషయాల్లో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం అజెండాలోని నాలుగు అంశాలను ఆమోదించి నట్లు ప్రకటించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, వైస్ చైర్మన్ అత్తోట నాగమణి, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, ఎంఈ శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

భక్తి ప్రవత్తులతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-రెంట చింతల: ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా వర్థిల్లు తున్న వాసవీ కన్యకా పరమేశ్వరి తన భౌతిక దేహాన్ని విడిచి భగవం తునితో ఐక్యమైన రోజును పురస్కరించుకుని మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ,నగర సంకీర్తన, ఆర్యవైశ్య పతాకావిష్కరణ, గణపతి పూజ, వాసవీ మాతకు అభిషేకాలు, మహా మంగళ హారతి, సాయంత్రం భగవద్గీత పారాయణం, పల్లకిలో అమ్మవారి ఊరేగింపు జరిపారు. ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు కుంకు మార్చన, భజనలు, ప్రదక్షిణలు సేవలు చేశారు. ఆలయ పూజారి శ్రిష్టి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించగా, ఏర్పాట్లను కమిటీ చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షించారు. వేడుకను పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళలు తమ ఇంటి ముఖద్వారాలకు మామిడి తోరణాలు కట్టి,వాకిళ్ల ముందు రంగులతో ముగ్గులు వేసి ఇళ్లను అలంకరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఏపీ జీఈఎ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, నాయకులు జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో సుమారు 5 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉండి పని చేస్తున్న గ్రేడ్-2 వసతి గృహ సంక్షేమ అధికారులకు గ్రేడ్-1 అధికారులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే కరోనా సమయంలో సుమారు 4 సంవత్సరాల క్రితం చనిపోయిన ఉపాధ్యాయుల పిల్లలకు వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టుటకు సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి నియమకాలు చేపట్టే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పై విషయా లను సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తా మన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామిరెడ్డి, నగర శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, శరత్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, మహిళా విభాగం నాయకురాలు మల్లేశ్వరి, రోజా, పెన్షన్ సంఘ నాయకులు రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో మహిళ మృతిపై విచారణ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి జిల్లా వైద్యశాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించడంతో మహిళ మృతి చెందిన ఘటనపై విచారణ జరిపేందుకు సెంకడరీ హెల్త్ విభాగ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.రమేష్ కిషోర్ శుక్రవారం తెనాలి జిల్లా వైద్యశాలలో తల్లిపిల్లల విభాగంలో ఆపరేషన్ చేసిన సీనియర్ వైద్యులు డాక్టర్ రాంబాబు, ఇతర వైద్యులను ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. మంగళగిరి మండలం ఎర్ర బాలెంకు చెందిన గాజుల పావని ప్రసవం జరిగి 10 సంవత్సరాలు దాటిన తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిమిత్తం తెనాలి జిల్లా వైద్యశాలకు ఈ నెల 24వ తేదీన వచ్చిందని, పిపి యూనిట్ సీనియర్ వైద్యులు డాక్టర్ రాంబాబు మరో సర్జన్ డాక్టర్ సింహా చలం సహకారంతో ఆమెకు ఆపరేషన్ చేశారని చెప్పారు. డెలివరి జరిగిన వెంటనే ఆపరేషన్ చేయించు కుంటే ఎటువంటి ఇబ్బం దులు రావని, కొన్ని సంవత్సరాల తరువాత చేయించు కుంటే కాంప్లికేషన్స్ వచ్చే అవకాశం ఉంటాయని చెప్పారు. గుంటూరు వైద్యశాలలో కూడా దీనిపై విచారణ జరిపి సమగ్ర నివేదికను అందజేస్తామని అన్నారు. జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ మజీదా బేగం, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్య వాణి, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నియమావళి అనుసరించాలి

విశాలాంధ్ర-అమరావతి : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోకవర్గ ఎన్నికల షెడ్యూల్ను ఈసీఐ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అఖిలపక్ష మిత్రపక్ష పార్టీలన్నీ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతిఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమరావతి తహసీల్దార్ ఎం.దాయేనిలు కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ ఉంటుందని, 27వ తేదీన ఎన్నికలు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదిన ఓట్లు లెక్కింపు జరుగుతుందని చెప్పారు. గతంలో అమరావతి శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్లో రెండు పోలింగ్ బూతులు ఉన్నాయని, ఓటింగ్ శాతం పెరిగిన దృష్ట్యా మూడో బూత్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు ఉంటే తొలగిం చాలని తెలిపారు. పోలింగ్‌ను అన్ని పార్టీలు సమన్వయంగా అందిపుచ్చుకుంటూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ జిల్లా పరిషత్ మహి ళా ఉన్నత పాఠశాల నందు శుక్రవారం పదవ తరగతి విద్యార్థినీలకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అత్య ంత ఉపయోగకరంగా ఉంటుందని వినుకొండ విశ్వసాయి జూనియర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావనీల తండ్రి పేరు మీద నిర్వహిస్తున్న శ్రీ యడవల్లి సత్యనారాయణ శర్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ అప్పరాజు నాగేశ్వరరావు, భాగవతుల రవికుమార్, అప్పరాజు రామారావు, చంద్ర శేఖర్, నాగరాజు పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.నాగలక్ష్మి అధ్యక్షత వహిం చారు.వినుకొండ ప్రాంత యూ.టి.ఎఫ్ నాయకులు, విశ్వ సాయి జూనియర్ కళాశాల ఫిజిక్స్ ఫ్యాకల్టీ డాక్టర్ కే రామారావు, బయాలజీ ఫ్యాకల్టీ శ్రీమతి డి సుహాసిని, విద్యార్థినీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కొమెరా నీలంరాజు విజయం

విశాలాంధ్ర-మాచర్ల: 38వ జాతీయ క్రీడల్లో భాగంగా, ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మాచర్ల హనుమాన్ జిమ్‌కు చెందిన కొమెరా నీలంరాజు ప్రథమ స్థానం సాధించినట్లు జిమ్ కోచ్ ఆది విష్ణు యాదవ్, గౌస్ మొహిద్దీన్ తెలిపారు. వారం వారు మాట్లాడుతూ తమ జిమ్‌లో శిక్షణ పొందిన యువకులు ఎంతోమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. నీలం రాజు ఇప్పటికే రైల్వేలో ఉద్యోగం సాధించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నీలం రాజును కోచ్ శివకేశవ యాదవ్, అంజిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, గాదెశ్రీనివాస్‌రావు, రాము, డాక్టర్ విష్ణువర్ధన్ అభినందించారు.

ప్రజాప్రతినిధులకు సహాయ పోలింగ్ స్టేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-మాచర్ల: జరగనున్న ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎన్నికల దృష్ట్యా మాచర్ల నియోజక వర్గ పరిధిలోని సహాయక పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేయుటకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహసీ ల్దార్ బి కిరణ్ కుమార్ శుక్రవారం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎం. ఆర్.ఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన పోలింగ్ స్టేషన్ కు 16 కిలోమీటర్లు దాటి, దూరప్రాంతాల వారికి సహాయక పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులకు స్క్రీన్ ద్వారా వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, బి.వేణుబాబు, ఎండిఓ ఆర్.ఈ.వి.ఫణి కుమార్ నాయక్, డిటి బత్తుల వాణి తదితరులు పాల్గొన్నారు.

జూట్ వస్తువులను వాడుదాం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధి, పర్యావరణ రక్షణ కోసం ప్రజలందరూ జూట్‌తో తయారు చేసిన వస్తువులను వాడాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్త టీవీ రావు సూచించారు. స్థానిక చుట్టుగుంటలో ల్యాంప్ సంస్థ కార్యాలయంలో జూట్ బ్యాగుల తయారీ ఉచిత శిక్షణ కేంద్రంను శుక్రవారం టీవీ రావు, సాల్మన్ పాల్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీవీ రావు మాట్లాడుతూ ప్రతి మహిళ ఇలాంటి ఉచిత శిక్షణ ద్వారా ఉపాధి పొంది కుటుంబ అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని అన్నారు. ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అధ్యక్షత వహించారు. ఈ ఉచిత జూట్ బ్యాగుల శిక్షణ ప్రతి బ్యాచ్‌రెండు నెలలు కొనసాగుతుం దని, పాల్గొనదలచిన వారు 9912402364 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. ల్యాంప్ సంస్థ పతినిధి వెంకటేశ్వ రరావు, నల్లపాడు మాజీ సర్పంచ్ విప్పర్ల విజయ భాస్కర్, ల్యాంప్ సంస్థ ప్రతినిధులు షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జరిగిన ఏపీ ఏఈఎస్ఎ గుంటూరు జిల్లా ఎన్నికలు

– జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.శ్రీనివాసరావు, రామమోహనరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ ఏఈఎస్ఏ గుంటూరు జిల్లా ఎన్నికలు స్థానిక ఏపీ ఎన్‌జీజీఓ హోం నందు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలకి డీఎస్ఎన్ శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా సహాయ ఎన్నికల అధికారిగా వి.రమేష్..ఎన్నికల పరిశీలకులుగా పాపారావు వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా ఎం.శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శిగా కె.రామమోహన రావు, జిల్లా కోశాధికారి షేక్. అజిముల్లా, కార్యవర్గ సభ్యులందరూ ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గుంటూరు జిల్లా ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీ ఏఈఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సాయి కుమార్, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి శ్యాం సుందర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉమెన్ శివజ్యోతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా కమీషనరేట్ అధ్యక్షులు శాంతి స్వరూప్, కార్యదర్శి మణి కుమారి, కోశాధికారి షాబుద్దీన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి నూతన కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులను సన్మానించారు.

[illegible]
E.P. No. 8 / 2023 in O.S. No. 16 / 2022
(On the file of SCJ Repalle)
[illegible]
[illegible] ...D.హెచ్.ఆర్
[illegible]
[illegible] ....జె.డి.ఆర్
[illegible] 07-02-2025 [illegible] 10-30 [illegible]
[illegible] U.No. 191/A [illegible] Ac.0-72Cents, U.No. 190 Ac.0-04 Cents. Total Ac. 0-76Cents out of which [illegible] bounded by **East :** Own [illegible] of Respondent with way, **South:** Macherla to Karempudi Road, **West:** Shaik Sardar (Guard)Daba, **North:** Jani Daba. Which [illegible] the above boundaries an extent of 72.67 Sq. Yards or 60.81Sq.Mts. 800Sq.Feets of RCC Daba with Ground Floor and First Floor.
[illegible] రూ. 20,00,000/-
[illegible] రూ. 35,00,000/-
[illegible] : 8.07-02-2025.
[illegible]: 14-02-2025.
ఆచంట శ్రీనివాసరావు,
[illegible]
[illegible] సెల్: 9849031181.

జనరిక్ ఆధార్ ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక మార్కాపురం రోడ్డులోని శివసాయి మెడికల్స్ వారి జనరిక్ ఆధార్ నూతన ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మార్చి 8 వరకు ఎన్నికల కోడ్ నియమావళి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జనవరి 29న కృష్ణా గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ప్రకటనతో జిల్లాలో అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్చి 8 వరకూ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. జనవరి 03న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. జిల్లా అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు, రాజకీయ నాయకులకు ప్రకటనలతో ఉన్న క్యాలెండర్లను తొలగించాలన్నారు. కూడళ్లలో రాజకీయ నాయకుల విగ్రహాలకు నిబంధనల ప్రకారం ముసుగులు వేయాలన్నారు. గాంధీ, అంబేద్కర్ల విగ్రహాలకు ముసుగులు వేయాల్సిన అవసరం లేదన్నారు. వెయ్యికి పైగా ఓటర్లున్న పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీ వోలు పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కృష్ణా-గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఆర్వో మురళి, డీపీఓ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి రమణా రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి కాంతారావు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన 'విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కే25'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యార్థులు ఎల్లప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ముందుగా 'విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కే25'లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చిన్నారులు మొబైల్ ఫోన్‌ను సాధ్యమైనంత తక్కువగా వినియో గించాలన్నారు. అదేవిధంగా జంక్ ఫుడ్ తినకుండా సంప్రదాయ వంటలను మాత్రమే తీసుకోవాల న్నారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రౌండ్‌లో ఆటలు ఆడుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కుంటూ చదువులో బాగా ఫోకస్ చేయాలన్నారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నట్లయితే మానసి కంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఇలాంటి బాల మహోత్సవాలను నిర్వహించడం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పని చేయా లనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటు వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే ముందు జీవితంలో స్థిరపడతారని తెలిపారు.

50కు పైగా ఈవెంట్ల నిర్వహణ: విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్(5 నుంచి 7వ తరగతి), సీనియర్స్(8 నుంచి 10వ తరగతి) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించారు. ముందుగా స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4×100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు.

చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4×100 మీటర్ల రిలే పోటీలు నిర్వహించారు. వీటితో పాటు మ్యూజిక్ (క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్-లిటిల్ చాంప్, (గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ (క్లాసికల్, ఎలక్యూషన్), నిర్వహించారు.

పోటాపోటీగా క్రీడలు: రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్ లు జరగనున్నాయి. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై మరోసారి మోసపోవద్దు

– మేడా శ్రీనివాస్ పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్టీల్‌ప్లాంట్‌పై మరోసారి రాష్ట్ర ప్రజలు మోసపోవద్దని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేట్ పరం చేస్తున్నట్లు మోడీ సర్కార్ పార్లమెంట్ సాక్షిగా చెప్పిందని, అయితే ప్రస్తుత కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని బయట చేసిన ప్రకటనలకు విలువ ఉంటుందా ? అని ఆయన ప్రశ్నించారు. ఈ తరహా ప్రకటనతో ఆంధ్ర రాష్ట్ర

ప్రజలారా బీజేపీ చేతిలో మరోసారి మోసపోవద్దని, రాష్ట్రాన్ని సంపన్న రాష్ట్రంగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణమే శిరోధార్యమని అన్నారు.

VASTU HOUSING FINANCE
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
[illegible] 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, [illegible]
[illegible] 400013, మహారాష్ట్ర.
[illegible]

[illegible]

[illegible]

క్ర. సం.	[illegible]	[illegible]	ఆస్తి యొక్క వివరాలు	[illegible]
1	[illegible] LP0000000085112	[illegible]-2024 [illegible]-2024 [illegible] రూ.1185478	[illegible]	[illegible]
2	[illegible] HL0000000074430	30 [illegible] 24 [illegible] రూ.2661176	[illegible]	[illegible] 2025

తేది: 01.02.2025 [illegible]
[illegible] వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

రైతు బాంధవుడు 'సోమేపల్లి'

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మాజీ శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య 25వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సాంబశివ నగర్, భాస్కర్ సెంటర్, మండలంలోని తాతపూడి గ్రామంలో ఉన్న సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ సోమేపల్లి సాంబయ్య శాసన సభ్యులుగా ఉన్నప్పుడు చిలకలూరిపేటలో ఆయన చేసిన అభివృద్ధి గురించి వివరించారు అలానే పట్టణవాసులు నీటి కొరత లేకుండా డాక్టర్ జాన్ డేవిడ్ తో కలిసి డైక్ మెన్ తో మాట్లాడి వారి సహాయంతో చిలకలూరిపేటలో 200 ఎకరాలలో మంచినీటి చెరువును ఏర్పాటు చేయడం జరిగింది అని అది చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. ఇదే కాకుండా పలు గ్రామాలలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసి వారు ఉండటానికి నివేశన స్థలాలు కూడా దగ్గరుండి ఇప్పించటం జరిగిందని తెలియజేసారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ...

దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముకని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే సిద్ధాంతాన్ని నమ్మి వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన రైతు బాంధవుడు సోమేపల్లి పేట లోనే మళ్లీ పుట్టాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. మాజీశాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య 25వ వర్ధంతి కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న సోమేపల్లి విగ్రహానికి గోవిందు శంకర్ శ్రీనివాసన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు, చెరెడ్డి శ్రీరామ్ రెడ్డి సుంకర హరిబాబులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

మహిళతో గొడవపడుతున్న వ్యక్తి పై దాడి

– ఒకరికి తీవ్రగాయాలు.. పోలీసుల అదుపులో ఇద్దరు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ గాంధీహిల్ కరెంట్ ఆఫీసు ఎదురుగా ఫ్లాట్‌ఫాం పై తెల్లవారుజామున ఘర్షణ జరిగింది. మహిళతో గొడవ పడుతున్న వ్యక్తి పై మరో ఇద్దరు దాడికి పాల్పడ్డారు. ఈఘటన శుక్రవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గుంటూరు జిల్లాకు చెందిన సాయి కృష్ణ(28) కూలీ పనులు చేస్తాడు. రాత్రి వేళలో రోడ్డు పై నిద్రపో తాడు. లక్ష్మీ, కార్తీక్, రాము అనే వారు రైలులో గుట్కాలు అమ్ముతూ ఉంటారు. ఈ క్రమంలో గురువారం లక్ష్మీ అనే మహిళతో మద్యం మత్తులో గొడవపడ్డాడు. దీంతో అక్కడే ఉన్న కార్తీక్, రాములు కట్టర్‌తో సాయికృష్ణ బుగ్గలపై దాడి చేశారు. ఈ దాడిలో రక్తపు గాయపడి రోడ్డుపై పడిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు బాధితుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వాకర్స్‌కు ఎంతో మేలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో సాయంత్రం 4గంటల నుంచి 7గంటల వరకు వాకర్స్‌కు వాకింగ్ చేసుకునే వీలుగా ఉత్తర్వులు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాకర్స్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ఎన్టీఆర్, కృష్ణా డిస్ట్రిక్ట్ వాకర్స్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ, మురళీ మోహనరావు, రావిక్రృష్ణరావు, కే.సూరిబాబు, జీ.మురళీ కృష్ణలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని కలిసి రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో వాకర్స్‌కు వాకింగ్ చేసుకునే వినులుబాటు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఆ వినతి స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నీ ప్రభుత్వ కళాశాలు, పాఠశాలలో ఉదయం 4 గంటల నుండి 7గంటల వరకు వాకింగ్ చేసుకునే వినులు బాటు కల్పించింది. ఈ మేరకు వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు ఎన్‌బీఎం ప్రసాద్, సయ్యద్ జాఫర్, వాకర్స్ అదనపు కార్యదర్శి కొండాయగుంట రాము, బండారు వెంకటేశ్వరరావు, రామిశెట్టి సుధాకర్ తదితరులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా మాదల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య జన్మదిన వేడుకలు శుక్రవారం గుంటూరు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైతన్య అభిమానులు పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టాభిపురంలోని అనురాగ్ ఓల్డేజ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో మాదల చైతన్య పాల్గొని వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. అభిమానులతో పాటూ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని చైతన్య అన్నారు. ఎలాంటి కార్యక్రమమైనా ముందు పేదలకు, వృద్ధులకు సేవచేసే విధంగా రూపొందించుకోవాలని సూచించారు. యడ్లపల్లి కోటేశ్వర రావు అనే వికలాంగుడుకు కృత్రిమ కాలు(జైపూర్) కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద విద్యార్థులకు ఒక ఏడాదికి విద్యకు సంబంధించిన ఖర్చులు అందించారు. రుద్ర చారిటబుల్ ట్రస్ట్‌కు రూ.20 వేలు ఆర్థిక సహాయం, మహాప్రస్థాన వాహనం అందించనున్నారు. మాధవరావు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

5న విద్యార్థుల కోసం ఉద్యమ బాట - ఫీజు పోరు

– పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మేయర్ మనోహర్‌నాయుడు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకి దూరం చేస్తుందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి విమర్శించారు. దీనికి నిరసనగా ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి పోరు సలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరుకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిన్నాబత్తిన వినోద్ ఆధ్వర్యంలో మేయర్ మనోహర్ నాయుడు, వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, ఇతర విద్యార్థి నేతలు, పార్టీ ముఖ్యులతో కలిసి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి, మేయర్ మనోహర్ నాయుడులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల వారి చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ఫీజులకు అవసరమైనంత డబ్బులు లేక తల్లిదండ్రులు అప్పులు చేయడం జరుగుతోందని, ఇది మంచి పరిణామం కాదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, వైసీపీ నాయకులు బాలిరెడ్డి, సురసాని వెంకటరెడ్డి, మేకా రవి, బడే జగదీష్, గురిశెట్టి రవి, గంటి, మస్తాన్, కరీం, రాజేష్, అజయ్, సాజిద్, కిరణ్, అరుణ్, వర్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో దివ్యాంగులను భాగస్వాములుగా చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : జీవితం వడ్డించిన విస్తరి కాదు..అలాగని నల్లేరు మీద నడక కూడా కాదు. అన్నిటినీ కృషి, పట్టుదలతో నెట్టుకొస్తేనే లక్ష్య సాధన సాధ్యం అవుతుంది. ఇది అందరికీ వర్తించినప్పటికీ మినహాయింపు కలవారు కూడా ఎంతో మంది ఉన్నారు. తమ ప్రమేయం లేకుండానే ఏర్పడిన అవిటితనం ఒక వైపు ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే..మరో వైపు సమాజం చిన్న చూపు చూస్తూ మరింత ఇబ్బంది పెడుతోంది. అంగ వికలాంగులను జీవన స్రవంతిలో కలిసి పోయే విధంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగానే విద్య, ఉపాధి, భృతితో కూడిన సమగ్ర సంక్షేమం, తమ ప్రతిభాపాటవాలను వెలికితీయడం, భారంగా మిగిలిపోతున్న దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం, వారందరి మనోభావాలకు అనుగుణంగా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో మూడు విద్యా సంస్థలు పని చేస్తున్నాయి. నారాయణ పురంలో భవిత కేంద్రం (ఆదర్శ పాఠశాల) నడుస్తోంది. 110 మంది విద్యార్థులకు ఇక్కడకు 20 మందికి పైగా వస్తుంటారు. మిగతా వారంతా ఆ ఊర్లలో ఉండే పాఠశాలలకు వెళ్తుంటారు. వారికి టీఏ, ఎస్కార్ట్, అలవెన్సుల కింద ఏడాదికి రూ.9 వేలను ప్రభుత్వం ఇస్తోంది. ఆడపిల్లలకు స్టైఫండ్ ఏడాదికి రూ.2 వేలు ఇస్తారు. ప్రతి మంగళవారం డాక్టర్ వచ్చి ఫిజియోథెరపీ చేస్తారు. ఇక్కడ ఐఆర్పీలు భవనం శ్రీనివాసరెడ్డి, షేక్ కరిష్మా, డాక్టర్ శ్రీనివాసరావు పని చేస్తున్నారు. దాచేపల్లిలో సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉన్నారు. కేంద్ర నిధులతో పాటు ప్రజా సహకారంతో కూడా నడుస్తోంది. మధ్యాహ్నం పూట భోజనం పెడతారు. ఏడాదికి రెండు జతల దుస్తులు ఇస్తారు. స్పెషల్ టీచర్లు విద్యారాణి, శ్రీధర్ రెడ్డి, వెంకట రవీంద్ర ప్రసాద్ పని చేస్తున్నారు. ఇంకా ఈ పాఠశాలలు మాచర్ల, కారంపూడి, పిడుగురాళ్ల, నల్గొండలో ఉన్నాయి. నారాయణపురంలో ఫాతిమా మాతా దివ్యాంగుల పాఠశాల నడుస్తోంది. అందులో కూడా విద్యార్థులు చదువుతున్నారు. సిస్టర్లు విద్య బుద్ధులు నేర్పుతున్నారు.

అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీ అమ్మవారు

విశాలాంధ్ర-దాచేపల్లి: శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును శుక్రవారం ఆర్యవైశ్య సంఘీయులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తన అవతార లక్ష్యాన్ని నెరవేర్చిన వాసవీదేవి అమ్మవారు ఆత్మార్పణ చేస్తూ అగ్ని ప్రవేశం చేశారు. తొలుత అమ్మవారిని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

బహిరంగ ప్రకటన

[illegible]

తలశిల మధుసూదన రావు, న్యాయవాది
1-383/ఎ, కొత్తపేట, మంగళగిరి. సెల్: 9849957891

తిరోగమన పతన సంస్కృతికి ప్రత్యామ్నాయంగా

సాహిత్యం, కళలు, సంస్కృతులను ప్రోత్సహించాలి

– ఏఐపీఎల్‌సీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిర్బంధ, అణచివేత రాజకీయ పాలనకు, సనాతనం పేరుతో హీన, బానిస భావ, పతన సంస్కృతిని ప్రోత్సహిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా భావ సారూప్య ప్రజాస్వామ్య శక్తులతో ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించడానికి సమయం ఆసన్నమైనదని ఆల్ ఇండియా పీపుల్స్ లిటరేచర్ అండ్ కల్చరల్ ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు అన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల ఎదురు ఎన్జీవో అసోసియేషన్ సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించే అఖిల భారత ప్రజాసాహిత్య, కళా సాంస్కృతిక సభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వివిధ రాష్ట్రాల ప్రజా కళాకారులు డప్పుల, గజ్జల దరువుతో స్వాగతించారు. ఏఐపీఎల్‌సీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రకళ ప్రదర్శనను ప్రముఖ చిత్రకారులు టి.వెంకట్రావు ప్రారంభించారు. జాతీయ ఉపాధ్యక్షులు దివి కుమార్ సభకు స్వాగతం పలుకుగా నాయకులు రమణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. 'పీపుల్స్ లిటరేచర్' 11 సంచికను ఆవిష్కరించి జాతీయ ప్రధాన కార్యదర్శి రవిబాబు కీలక ఉపన్యాసం చేశారు. సభలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, సీఎస్ఆర్ ప్రసాద్, కాట్రగడ్డ దయానంద్, గౌతమ్ ముఖర్జీ, సుగధన్ పాల్ తదితరులు ప్రసంగించారు. ఆదివాసి నాయకులు రాంజీ గోర్డ్ జీవిత చరిత్రపై ఆదివాసి చిన్నారులు ప్రదర్శించిన 'బుడతల బుర్రకథ', 'శ్రీకాకుళోద్యమ గిరిజన పోరాట చరిత్రపై డాక్యుడ్రామా' పోరు దారి' ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని జన సాహితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ పర్యవేక్షించారు.

ఆపి ఉన్న కారులో నగదు చోరీ



విశాలాంధ్ర-చిలకలూరిపేట: నిలిపిఉన్న కారు అద్దం పగులగొట్టి నగదు దొంగతనానికి పాల్పడిన సంఘటన పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. పల్నాడు జిల్లా నకిరికల్లుకు చెందిన చందోలు ప్రకాశ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశ రావు మండలంలోని యడవల్లి గ్రామం వద్ద భూమి కొనుగోలు చేశాడు. ఈ భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ కోసం చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని, సాయంత్రం నాలుగు గంటల సమయంలో సంతకాలు పెట్టేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనికి వెళుతూ బ్యాగులో రూ.86వేలు నగదు ఉంచి కారు అద్దాలు ఎత్తి లాక్ చేసుకొని వెళ్లాడు. ఇది గమనించిన దొంగలు చాకచక్యంగా కారుడోరు అద్దం శబ్దం కాకుండా కెమికల్స్ ఉపయోగించి అద్దం తొలగించి దొంగతనానికి పాల్పడ్డారు. బ్యాగులోని నగదు తీసుకొని బ్యాగును ఎన్ఆర్టీ సెంటర్‌లోటి హోటల్ ఎదురు పారవేసి వెళ్లారు. బ్యాగులో చెక్‌బుక్, ఫోన్‌నంబర్ ఉన్న నేపథ్యంలో బ్యాగు గమనించిన స్థానికులు సాయంత్రం ఐదు గంటల సమయంలో ప్రకాశరావు కు ఫోన్ చేసి బ్యాగు రోడ్డుపై పడి ఉన్న విషయాన్ని తెలిపారు. దీంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని బాధితు డికి బ్యాగ్ అప్పగించారు. బాధితుడు పోలీసులకు సమాచారం అందజేయడంతో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలునమోదు చేసుకున్నారు.

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, బోసురోడ్డులో వేంచేసియున్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. గతంలో డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఇచ్చిన వాగ్దానం ప్రకారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా జరుపుకునే సందర్భంగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి నూతన వస్త్రాలు అందజేసి విశేష పూజలు నిర్వహించారు. సాలిగ్రాం మఠం ట్రస్ట్ శ్రీ విద్యాపీఠం నిర్వాహకులు పరమపూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) పూజలతో ప్రారంభమయ్యాయి. దాస సాహిత్య ప్రాజెక్టు గుంటూరు- కృష్ణాజిల్లాల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు (వాసు) పర్యవేక్షించారు. ఉదయం నుండి రాత్రి వరకు వేల సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. వివిధ పట్టణాల నుండి గ్రామాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, భజన కార్యక్రమం, అన్నమాచార్య బృందం వారు అమ్మవారి మీద పాటలను గానం చేశారు. వెంకటలక్ష్మి బృందం వారు కూచిపూడి సాంప్రదాయ నృత్యాలు, కన్యకాపరమేశ్వరి అమ్మవారి మీద నృత్య నాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు. పట్టణ పురవీధులలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర - వినుకొండ : చైతన్య ప్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ముందుగా రిపబ్లిక్ డే రోజు పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కమిషనర్‌గా అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్‌ను దుశ్శాలువా పూలమాలతో సత్కరించి చైతన్య ప్రవంతి సభ్యులు మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ తెల్లవారుజామునే వినుకొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని, అందుకు గుర్తింపుగా చైతన్య ప్రవంతి సేవా సంస్థ దుప్పట్లు అందజేయడం అభినందనీయమన్నారు. సన్మాన గ్రహీత మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే నాకు ఈ అవార్డు వచ్చిందని కృతజ్ఞతలు తెలుపుతూ సామా న్యమైన చిరుఉద్యోగి గత రెండు దశాబ్దాలుగా చైతన్య ప్రవంతి, గుమ్మడి వృద్ధాశ్రమం, గుమ్మడి కళా పీఠం నడుపుతూ 7వేల కార్యక్రమాలు చేయటం తనను విస్మయానికి గురి చేస్తుందని భవిష్యత్తులో వీరికి, వీరి సంస్థలకు అండగా ఉంటానని తెలిపారు. తెలుగు గొప్పదనం గురించి పద్యం రూపంలో పాడిన పౌరాణిక రంగస్థల కళాకారుడు రామాపురం వెంకటేశ్వర్లును చప్పట్లతో అందరూ అభినందించారు. చైతన్య ప్రవంతి వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, అందరివాడు సద్దాం, రంగస్థల కళాకారులు రామ పురం వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ జీవనజ్యోతి స్వచ్ఛంద సంస్థ మంద వెంకట్రావు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు చౌడవరం చంద్రరాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలను వెంటనే మంజూరు చేయా లని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక చౌడవరం సీఆర్ నగర్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల కోసం భూ పోరాటాలు నిర్వహించి ఇళ్ల స్థలాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగిందని, దానికి సంబంధించి 16 సంవత్సరాల నుంచి అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాల పట్టాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 2019కి ముందు స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ప్రజలకు ఇళ్ల స్థలాల రెగ్యులేషన్ చేస్తామని చెప్పటాన్ని స్వాగతిస్తూ త్వరితగతిన నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలకు పట్టాలు లేకుండా నివసిస్తున్న ప్రజలకు త్వరితగతిన రెగ్యులేషన్ అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయకుమార్, దేవానాయక్, నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

దళిత సాధికారతే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వెనుకబడి ఉన్నామనే భయాన్ని వీడి ఎప్పుడైతే ముందుకు వెళతారో అప్పుడే స్త్రీలు సాధికారత సాధించగలరని ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్‌బాబులు అన్నారు. మహిళలు కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రూప కల్పన చేసి అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గోరంట్లలోని డీ-స్వేర్ కన్వెన్షన్ హాలు నందు 'క్షేత్ర స్థాయి మహిళా సమ్మేళనం' శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా నిలుస్తున్న మహిళలను గుర్తించి, గౌరవించి వారిని ప్రోత్సహించేందుకు డీబీఆర్‌సీ చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్న డీబీఆర్‌సీ సంస్థ భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలన్నారు. డీబీఆర్‌సీ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో ప్రత్యేకించి మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు డీబీఆర్‌సీ గత 5 సంవత్సరాల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ జె.నాగలక్ష్మీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్, డీడీఎం శరత్ బాబు, ఏఎన్‌యూ ప్రొఫెసర్ శాంతిశ్రీ, సైకాలజిస్ట్, ప్రొఫెసర్ అరవింద్, చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డాక్టర్ రమణమూర్తి, ఎం.హేమలత, రమాదేవి, కోటేశ్వరరావు, మల్లెల చిన్నప్ప వివిధ జిల్లాల నుంచి 200 మంది మహిళా నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి పట్టణంలోని మహా లక్ష్మమ్మ చెట్టు ప్రాంతం వద్ద సీపీఐ 17వ శాఖ సభ జరిగి ంది. ఈ సభకుశాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్య దర్శి అన్నవరపు ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణలు హాజరయ్యారు. గత ఎన్ని కల ముందు రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయాల్సిందేనని వారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేమని చెప్పడం సరైనది కాదని వారు విమర్శించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పి రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టేస్తు అధోగతి పాలుచేస్తుందని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న ఆయా ప్రాంత ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక సమస్యలు కూడా పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 17వ వార్డు సీపీఐ శాఖ సభలో ఏడుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఆ శాఖ కార్యదర్శిగా గండికోట దుర్గారావును ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా గుణదల లూర్ధుమాత మహోత్సవాల నవదిన ప్రార్ధనలు ప్రారంభం

- దేవుని రక్షణ ప్రణాళికలో మరియమాత పాత్ర విశిష్టమైనది
- బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలో రెండో అతిపెద్ద కతోలిక పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన గుణదల లూర్దుమాత మహోత్సవాల నవదిన ప్రార్ధనలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికర్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి, డయోసిస్ ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ ఫాదర కొలదాని మరియన్న, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువులు పుణ్యక్షేత్రం ప్రధాన చర్చివద్ద మరియమాత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలగతోటి జోసఫ్ రాజారావు భక్తులకు సందేశమిస్తూ జగద్గురువులు పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ గారు 2025 సంవత్సరాన్ని జూబ్లి సంవత్సరంగా ప్రకటించటం జరిగిందన్నారు. దేవుని రక్షణ ప్రణాళికను కొనసాగించటానికి మరియమాతను దేవునితల్లిగా ఎన్నుకోవటం జరిగిందన్నారు. స్త్రీలందరిలో మరియమాత ధన్యురాలని తెలిపారు. క్రీస్తు తల్లి అయిన మరియమాతను గౌరవిస్తే దేవుని అనుగ్రహాలు తప్పక లభిస్తాయని చెప్పారు. మరియతల్లి మధ్యవర్తిత్వ ప్రార్ధన ద్వారా దేవునిని చేరుకోవచ్చని వివరించారు. గత సంవత్సరం గుణదల మాత 100 సంవత్సరాల మహోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించటం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జరిగే 101వ గుణదల మాత మహోత్సవాలకు కూడా భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుని దిగ్విజయం చేయాలని కోరారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి సంయుక్తంగా మాట్లాడుతూ గుణదల లూర్దుమాత దర్శన భాగ్యం పొందిన భక్తులకు వరాలు లభిస్తాయని అన్నారు.. తొమ్మిదిరోజుల పాటు జరిగే నవదిన ప్రార్ధనలలో లూర్దుమాత తిరునాళ్లకు భక్తులను సంసిద్ధులను చేయటం జరుగుతుందన్నారు. అనంతరం వికార్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువులు దివ్యసత్ప్రసాద "మందసంతో" కొండపై మరియమాత స్వరూపం వద్దకు చేరుకున్నారు. అనంతరం లూర్ధుమాత స్వరూపం వద్ద "సమిష్టి దివ్యపూజాబలి" సమర్పించారు. ప్రొక్యూరేటర్ ఫాదర్ బొడ్డు ఆనంద్, ఫాదర్ యం. చిన్నప్ప, ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ పసల తోమస్ తదితర గురువులు, సంఘ పెద్దల ప్రెసిడెంట్ నువ్వుల విజయరాజ్, కన్యాస్త్రీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.